కర్నూలు I నంద్యాల
వార్త
7 జూలై, 2024 ఆదివారం, పేజీలు 4

# మూడో తరగతి విద్యార్థినిపై రెచ్చిపోయిన క్లాస్ టీచర్

**నంద్యాల విద్య, జూలై 6,ప్రభాతవార్త :** నంద్యాల పరిధిలోని చాపిరేవులగ్రామంలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాలలో మూడవతరగతి విద్యార్థినిపై క్లాస్ టీచర్ రెచ్చిపోయి టీచర్ తన బెత్తానికి విద్యార్థిపై పనిచెప్పింది. విద్యార్థినికి టీచర్ కొట్టిన దెబ్బలకు ఒంటిపై చేతులపై, కాళ్ళపై, తొడలపై వాతలు పడ్డాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఎలిమెంటరీ పాఠశాల వద్ద ఘర్షణకు దిగారు. విద్యార్థిని టీచర్ మాట వినలేదనే నెపంతో విద్యార్థినిపై విరుచుకుపడి ఇష్టానుసారంగా కొట్టిందని విద్యార్థిని తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలో పాఠశాల విద్యార్థిని విద్యార్థుల పట్ల టీచర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని



జరిగిన సంఘటనతో ఇతర విద్యార్థిని విద్యార్థులకు జరిగిన సంఘటన విషయం కూడ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థినిపై జరిగిన సంఘటనపై చాపిరేవుల గ్రామ పెద్దలు జోక్యం చేసుకోవడంతో సమస్య సద్దుమణిగిందని గ్రామ ప్రజలు తెలిపారు. చాపిరేవుల గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలలో జరిగిన సంఘటనపై విద్యాశాఖాధికారులు స్పందించి విద్యార్థినిపై దురుసుగా ప్రవర్తించిన టీచర్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తల్లిదండ్రులు గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈవిషయంపై జిల్లా విద్యాశాఖాధికారి కొండా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విచారణ జరుపుతున్నామని సమస్య పరిష్కరించామని తెలిపారు.

### పెద్ద మల్లెలమ్మ చెరువు తూమును

## పరిశీలించిన ఎమ్మెల్యే



**వెలుగోడు,జూలై 6,ప్రభాతవార్త :** వెలుగోడు గట్టుతాండ సమీపంలోని నల్లమల అభయారణ్యంలో గల పెద్ద మల్లెలమ్మ చెరువు తూమును శనివారం శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అటవీశాఖ అధికారి ఎం.ఖాన్‌తో కలిసి పరిశీలించారు. చెరువుతూమును అటవీశాఖ అధికారులు మూసివేశారు. దీంతో రైతులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన పరిశీలించారు. అటవిశాఖ అధికారులతో చర్చించి ఎవరికి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అన్నారపు శేషారెడ్డి, పట్టణ అధ్యక్షులు కలిలుల్లాఖాన్, మైనార్టీ నాయకులు మోమిన్ రసూల్, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ సూర్యనారాయణ, మండ్ల శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసికి గడ్డుకాలమేనా....!

### - నిండని జలాశయాలు 2.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందేనా?



**పాములపాడు, జూలై 6, ప్రభాతవార్త :** కర్నూలు-కడప కాల్వకు నీటి విడుదల గడ్డుకాలంగా మారింది. కర్నూలు, కడప జిల్లాలో 0-306 కిలోమీటర్ల వరకు కెసి కాల్వ విస్తరించి ఉంది. అయితే ప్రస్తుతం ఎగువన జలాశయాలు పూర్తిస్థాయిలో నిండకపోవడంతో కెసి కాల్వకు ఇప్పట్లో నీటి విడుదల జరిగే అవకాశాలు కానరావడం లేదు. కెసి ఆయకట్టు కింద 2.65 లక్షల ఎకరాలకు సాగునీటి విడుదలపై సందిగ్ధత నెలకొంది. కర్నాటక రాష్ట్రంలోని ఆలమట్టీ జలాశయం ఇంతవరకు పూర్తి నిండలేదు. తుంగభద్రజలాశయం పూర్తిస్థాయి నీటి సామార్థ్యం 110 టిఎంసిలు కాగ ప్రస్తుతం 13 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉంది. ఎగువ నుండి తుంగభద్ర జలాశయానికి 18 వేల క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. అంతేకాకుండా సుంకేసుల జలాశయం నీటి సామార్థ్యం 1.2 టిఎంసిలు ఉండగా ప్రస్తుతం ఒక టిఎంసి నీరు మాత్రమే నిల్వ ఉందని జలవనరుల శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. జలాశయాలు పూర్తిగా నిండకపోవడంతో కెసి ఆయకట్టు కింద ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు అయ్యేనా అని రైతన్నల్లో ఆందోళన నెలకొంది. ఇది ఇలా ఉండగా శ్రీశైలం జలాశయం కూడ నిండకపోవడంతో ముచ్చుమర్రి ఎత్తిపోతల నుంచి కెసి కాల్వకు నీటి విడుదల చేపట్టే అవకాశం లేదు. రైతన్నలు వారంలో వరిసాగు చేసేందుకు నారు పోసేందుకు సిద్దమవుతున్ననేపథ్యంలో కెసికి నీటి విడుదలపై స్పష్టత లేదు. కెసి ఆయకట్టు కింద 0 నుంచి 120 కిలోమీటర్ల వరకు పాములపాడు మండలంలోని శాంతినిలయం లాకెన్స్‌ల దాక ఆయకట్టు విస్తీర్ణం 16 వేల ఎకరాలు, నాన్ ఆయకట్టు 9 వేల ఎకరాలు ఉంది. కాగ కెసికి సమృద్ధిగా నీటి విడుదల చేపడితేనే ఆయకట్టుకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఈఏడాది ఎగువన జలాశయాలు ఇప్పటి వరకు నిండకపోవడంతో రైతన్నలు నిరాశ చెందుతున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తే తప్ప జలాశయాలు నిండే పరిస్థితులు కానరావడం లేదు. ఏది ఏమైనా కెసి ఆయకట్టుకు సకాలంలో నీటి విడుదల ఇప్పట్లో అయ్యే అవకాశాలు లేనట్లుగానే ఉన్నాయి.

### మొక్కలు నాటి పర్యావరణాన్ని

## కాపాడుకోవాలి

### - మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** అడవుల సంరక్షణ పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈసందర్భంగా నంద్యాల ఎస్ఆర్‌బిసి రోడ్డులో గల తోయిబా ఈద్గా వారి ఆధ్వర్యంలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని హరితహారంలో భాగంగా స్థానిక అధికారులతో, ఈద్గా కమిటీ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఇంటిలో, పొలాల గట్లపై మొక్కలు నాటాలని, కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ల అవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలన్నారు. గ్రీనరీలో నంద్యాల నియోజకవర్గాన్ని మొదటిస్థానంలో ఉంచేందుకు కృషిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతిఒక్కరు హరిత హారంలో భాగస్వాములై మొక్కలు నాటాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యానికి మించి మొక్కలు నాటి అందరిని ఆశ్చర్యపరిచేలా మొక్కలను పెంచాలన్నారు. మొక్కల పెంపకమే కాదు వాటికి నీరుపోసి సంరక్షించాలని కోరారు. మొక్కలు పెంచడంతో వర్షాలు, పరిశుభ్రత, స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. భవిష్యత్తు తరాలకు పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణం అందించినవారం అవుతామన్నారు. మానవజాతికి మొక్కలే అధారమన్నారు. ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటి వాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మున్సిపల్ కమిషనరు అధికారులు, టిడిపి నాయకులు, ఈద్గా కమిటీ సభ్యులు మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రామనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఠాధిపతి

**మంత్రాలయం,జూలై 6,ప్రభాతవార్త:** తమిళనాడులోని రామేశ్వరంలో వెలసిన శ్రీ రామనాథస్వామి వారికి శనివారం మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రాలయం పీఠాధిపతితో పాటు శ్రీ విశ్వవల్లభ తీర్థులు పుణ్యస్నానాలు ఆచరించి విశేష పూజల్లో పాల్గొన్నారు.మంగళ హారతి తదితర పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు.ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.



# ఉచిత ఇసుక విధానం

### జిల్లాలో కౌతాళం మండలం గుడికంబాళి వద్ద ఇసుక స్టాక్ పాయింట్ ఈ నెల 8వ తేది నుండి ఇసుక రవాణా - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, జూలై 6, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 8 వ తేది నుండి ఉచిత ఇసుక విధానం అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. శనివారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిఎల్ఎస్సీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జూలై 8వ తేది నుండి కౌతాళం మండలం గుడికంబాళి స్టాక్ పాయింట్ నుండి ప్రజల అవసరార్థం ఇసుక రవాణాను ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గుడికంబాళి స్టాక్ పాయింట్ లో ఇప్పటివరకు 29 వేల 351 టన్నులు ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గుడికంబాలి స్టాక్ పాయింట్ లో అందుబాటులో ఉన్న స్టాక్ ను వెంటనే కౌతాళం తహసిల్దార్ పంచనామా చేసుకొని హ్యాండ్ ఓవర్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే ఇసుక డిపో వద్ద విఆర్ఎ లేదా విఆర్ఓ లను ఇన్చార్జి లుగా నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్టాక్ పాయింట్ లను ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించాలన్నారు. ఇసుక సరఫరాలో అక్రమాలు జరిగితే స్టాక్ పాయింట్ ఇన్చార్జిలే బాధ్యులని కలెక్టర్ హెచ్చరించారు. ఇసుక రవాణా వివరాలను తనకు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే సి.బెళగల్ మండలంలో 5 డీసిల్టినీగ్ పాయింట్లు.. కొత్తకోట, కె.సింగవరం, ఈర్లదిన్నె, గుడుమాల, పల్లెదొడ్డి ఉన్నాయని, వీటికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నుండి క్లియరెన్స్ ఇచ్చిన వెంటనే వీటిని కూడా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని, ఆ మేరకు క్లియరెన్స్ వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మైన్స్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిఎల్ఎస్సీ)చే ఇసుక టన్నుకు రూ.335 నిర్ణయించడం జరిగిందన్నారు. రేవుల్లో ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాన్స్పోర్టేషన్, సీనరేజ్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, జిఎస్టీ ల కోసం మాత్రమే ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందన్నారు. వినియోగదారులు డిజిటల్ పేమెంట్ ద్వారా మాత్రమే చెల్లింపులు చేయాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

### స్టాక్ పాయింట్ నుండి లోడింగ్, రవాణా చార్జీలు

# వినియోగదారుడే భరించాలి



**నంద్యాల, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 8వ తేది నుండి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలుచేస్తోందని స్టాక్ పాయింట్ నుండి లోడింగ్, రవాణా చార్జీలు వినియోగదారుడే భరించాల్సి ఉంటుందని ఇంచార్జీ జిల్లా కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకా న్ఫరెన్స్‌హాల్‌లో ఉచిత ఇసుక విధానం అమలుపై అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో గనులశాఖ ఏడి రామచంద్ర, నంద్యాల ఆర్డీఓ మల్లి ఖార్జునరెడ్డి, డిటిసి శివారెడ్డి, కెసి కెనాల్ ఈఈ తిరుమలేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఇంచార్జీ కలెక్టరు టి రాహుల్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే సోమవారం నుండి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోందన్నారు. ఈమేరకు నిల్వ ఉన్న స్టాక్ పాయింట్‌ల నుండి లోడింగ్ రవాణా చార్జీలు వినియోగ దారుడే భరించాల్సి ఉంటుంద న్నారు. నంద్యాల జిల్లాలో ప్రతిరోజు 5 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం ఉంటుందని ఇసుక నిల్వలు స్టాక్ పాయింట్‌లు జిల్లాలో లేనికార ణంగా సమీప జిల్లాలైన కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల స్టాక్ పాయింట్ నుండి రవాణా చేసుకో వాల్సి ఉంటుందన్నా రు. కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని గుడి కంబాలి స్టాక్ పాయింట్, కడప జిల్లా కొండా పురం మండలంలోని కే వెంకటా పురం, అనంతపురం, సిద్దవటం మండలం లోని జ్యోతి, విఎన్ పల్లి మండలంలోని ఎర్రబల్లి స్టాక్ పాయింట్ నుండి ఉచిత ఇసుకను వినియో గదారులు రవాణాచేసుకో వాల్సి ఉంటుంద న్నారు. ఉచిత ఇసుక నిల్వల స్టాక్ పాయింట లపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.స్టాక్ పాయింట్‌ల వద్ద వినియోగదా రుడు అదార్‌కార్డు, మొబైల్ నం.లతో వెళ్లి ఇసుక తవ్వడానికి లోడింగ్‌కు ప్రతిమెట్రిక టన్నుకు రూ.335ల ప్రకారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రతి వినియోగదా రునికి 20 మెట్రిక్ టన్నుల వరకు ఇసుక తీసుకోవచ్చన్నారు. డిజిఎం పోర్టల్‌లో లాగిన్ అయితే స్టాక్ పాయింట్‌లలో ఉన్న ఇసుక నిల్వలు వినియోగదారులకు కనిపిస్తాయన్నారు. ఇసుక తరలించే వాహనాలకు మాన్యువల్ పర్మిట్‌లను తనిఖీచేయాలని పోలీస్ అధికారులకు సూచిం చారు. జిల్లా నుండి అక్రమంగా తరలించే మట్టి, ఇసుక రవాణాలపై పోలీస్ రెవిన్యూ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టరు అదేశించారు. జిల్లాలో ఉన్న ఇసుక పాయింట్‌లపై తనిఖీలు నిర్వహించాలని ఆర్డీఓను అదేశించారు. స్టాక్ పాయింట్ దగ్గర డిజిటల్ పేమెంట్ ద్వారా చెలి ంచి ఇసుక రవాణా చేసుకోవాలన్నారు. జిల్లాలోని వినియోగదారులకు ఇసుక లభ్యతపై ఎలాంటి సమస్యలు లేకుండా మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరు సంబంధిత అధికారులను అదేశించారు.

### 14 రకాల పంటలకు...

## మద్దతు ధర పెంపు

### -కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

**నంద్యాల, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి, జొన్న, పత్తి సహా 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర పెంపునకు అమోదం తెలిపింది. క్యాబినెట్ బేటితో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర రైల్వే సమాచార ప్రసారాల శాఖ మంత్రి అశ్వీనీవైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.వరి పంటకు కనీస మద్దతు ధరను రూ.117 అదనంగా పెంచడంతో క్వింటాళ్ళ ధాన్యం ధర రూ.2300లకు చేరింది. తాజా పెంపుతో పలు పంటల మద్దతు ధరలు (క్వింటాలు) వరి (సాధారణరకం) రూ.2300, వరి (గ్రేడ్-ఎ)రూ.2320, జొన్న (హైబ్రిడ్) రూ.3,371, జొన్న (మాల్‌దండి) రూ.3,421లు, సజ్జలు రూ.2,625, రాగులు రూ.4,290, మొక్కజొన్న రూ.2,225, వేరుశెనగ రూ.6,783, పొద్దుతిరుగుడు విత్తనాలు రూ.7280, నువ్వులు రూ.9,267లు, సోయాబిన్ (పసుపు) రూ.4,892లు, పెసలు రూ.8,682లు, పత్తి (మధ్యరకం) రూ.7,121లు, పత్తి (లాంగ్ స్టెపెల్)రూ.7,521లు, కంది రూ.7,550లు, మినుములు రూ.7,400లకు చేరాయి. అలాగే మహారాష్ట్రలోని విధావన్ వద్ద గ్రీన్ ఫీల్డ్ డీప్ డ్రాఫ్ట్ పోర్టును రూ.76,200 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇది పూర్తి అయితే ప్రపంచంలోనే టాప్-10 పోర్టుల్లో ఒకటిగా నిలవనుంది. ఈపోర్టు నిర్మాణం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు పది లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నట్లు అంచనా.గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో మొత్తం రూ.7,453 కోట్లతో చెరో 500 మెగా వాట్ల సామార్థ్యంతో అఫ్‌షోర్ పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి క్యాబినెట్ అమోదం తెలిపింది. అలాగే వారణాసిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.2,869.65 కోట్లతో కొత్త టెర్మినల్ భవనం నిర్మాణంతో పాటు రన్‌వే విస్తరణ ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించింది.

### శ్రీ మద్దిలేటిస్వామి ఆలయానికి

## రూ.2.58లక్షల ఆదాయం



**బేతంచెర్ల, జూలై 6, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.2,58,011ల ఆదాయం చేకూరినట్లు ఈవో మరియు ఉపకమిషనర్ రామాంజనేయులు శనివారం తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇందులో భాగంగా దర్శనం టిక్కెట్లు, అభిషేకాలు, అర్చనలు, లడ్డూ ప్రసాదాలు, వివిధ సేవా టిక్కెట్ల విక్రయాలతోపాటు భక్తుల విరాళంతో ఈ మొత్తం చేకూరినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా చాగలమర్రి మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన ఎద్దుల జయరామిరెడ్డి ఆయన సతీమణి ఎద్దుల జయలక్ష్మి, కుమారుడు ఎద్దుల కిరణ్ కుమార్‌రెడ్డి ఆయన సతీమణి శ్రావణి, ఇతర కుటుంబ సభ్యులు స్వామివారి ఆలయ అభివృద్ధికి రూ.1,00,116ల విరాళం అందజేసినట్లు ఈవో తెలిపారు.



## తగ్గించిన ఆర్టీసి బస్సు చార్జీలు

**నంద్యాల విద్య, జూలై 6, ప్రభాతవార్త:** నంద్యాల ఆర్టీసి డిపోలోని బెంగుళూరు కూకట్‌పల్లి హైదరాబాద్ తిరిగే ఇంద్ర ఏసీ బస్సు సర్వీసులకు 10శాతం టిక్కెట్‌లో తగ్గిస్తు నిర్ణయం తీసుకున్నట్లు డిపో మేనేజర్ అల్లాడి గంగాధర్ శనివారం తెలిపారు. నంద్యాల నుండి కూకట్ పల్లికి వెళ్లె బస్సు చార్జీలు ప్రస్తుతం రూ.730లు ఉండగా దాన్ని రూ.670లుగా మార్పుచేశారు. నంద్యాల నుండి హైదరాబాద్ వెళ్లె బస్సు చార్జీ ప్రస్తుతం రూ.690లు ఉండగా రూ.630లకు తగ్గించారు. నంద్యాల నుంచి బెంగుళూరికి వెళ్లె బస్సు చార్జీ రూ.890లు ఉండగా దానిని రూ.810లకు తగ్గించారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు. నంద్యాల బస్‌స్టేషన్‌లో విచారణ ఫోన్ నం.9441486408కు వివరాలను తెలుసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

## స్వేచ్ఛ సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరులు మహానేత డా.బాబు జగ్జీవన్‌రాం



**కర్నూలు హాస్పిటల్, జూలై 6, ప్రభాతవార్త:** స్వేచ్ఛ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం విశ్రమించకుండా సమర శంఖం పూరించిన ధీరులు డా. బాబు జగ్జీవన్ రామ్ అని ఐటిడిపి జిల్లా అధ్యక్షులు గట్టు తిలక్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. డా.బాబు జగ్జీవన్‌రాం జీవిత కాలంలో పేదల కోసం ఎన్నోసేవలు అందించారన్నారు. పార్లమెంటును ఏలిన మహా అనుభవ శీలి.వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య, రైల్వేశాఖ మంత్రిగా ఉప ప్రధానిగా ఆయన సేవలు అనిర్వచనీయమన్నారు. ఇటువంటి మహానీయుడిని అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐటిడిపి కర్నూలు నియోజకవర్గ అధ్యక్షులు మంద అఖిల్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారప్ప, ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఐటిడిపి నియోజకవర్గ సభ్యులు దినేష్, శ్రీను, చంద్రశేఖర్, నగేష్, సుధాకర్, మనోజ్‌లు పాల్గొన్నారు.

## డెంగ్యూ డయేరియాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చాగలమర్రి, జూలై 6, ప్రభాతవార్త:** డెంగ్యూ మరియు డయేరియా వ్యాధుల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముత్యాలపాడు క్లస్టర్ వైద్యాధికారి డాక్టర్ ఎస్.తస్లీమా సుల్తానా పేర్కొన్నారు. శనివారం మండలంలోని డీవనిపెంటలో డెంగ్యూ, డయేరియాల పై వైద్యాధికారి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, డయేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ తమ తమ వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాత్రివేళల్లో దోమకాటుకు గురికాకుండా దోమతెరలు తప్పకుండా వాడాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు గుడ్లు పెట్టి ప్రబలమవుతాయని అందువల్ల నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉన్న చోట అబేట్ ద్రావణం లేదా ఏస్పేర్ ఆయిల్‌ను పిచికారి చేయించాలన్నారు. డయేరియా, అతిసార సోకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలను తాగడం ద్వారా వాటిని అరికట్టవచ్చున్నారు. ఎప్పటికప్పుడు చేతులు పరిశుభ్రంగా సబ్బుతో శుభ్రపరుచుకోవాలని, చంటిబిడ్డలకు తల్లిపాలు ఇవ్వడం మంచిదన్నారు. మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగించడం ద్వారా కూడా వ్యాధులను అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, కె.వి.సుబ్బరాయుడు, సీహెచ్‌వో క్రిష్ణమ్మ, ఏఎన్ఎం సంధ్య, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఆత్మకూరుకు ప్రముఖ సీని హిరో సుమన్‌రాక

### రెండు తెలుగు రాష్ట్రాలలో 25 షోరూమ్‌లు ప్రారంభం

**ఆత్మకూరు జూలై06,ప్రభాతవార్త:** సీని చరిత్రలో పేరు ప్రఖ్యాతాలు సంపాదిస్తున్న ఆంధ్రుల అందగాడు ప్రముఖ హిరో సుమన్ నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో నేడు ఎద్దుల కాటన్ ప్రవేట్ లిమిటేడ్ నూతన వస్త్రాలయ షోరూమ్‌ను ప్రారంభించేందుకు ఆత్మకూరుకు వస్తున్నట్లు ఎద్దుల కాటన్ ప్రవేట్ లిమిటేడ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, డైరెక్టర్లు సూర్యారెడ్డి, సత్యారెడ్డిలు శనివారం విలేకరుల ముందు వెల్లడించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో మొత్తం 25 షోరూమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు, పురుషులకు 10శాతం డిస్కౌంట్‌తో వస్త్రాలను ఇస్తామన్నారు. నూతన వస్త్రాలయాలను ఏర్పాటు చేయడంలో ముందుంటామని తెలిపారు. రాయలసీమలోని నంద్యాల జిల్లాలో ఏర్పాటు చేయడం గౌరవంగా ఉందన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కొత్తపల్లి, జూలై6, ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గోకవరం ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ విజయేంద్ర, డాక్టర్ షేక్ జుబేదా బేగం అన్నారు. వారు శనివారం మండలంలోని గోకవరం ప్రాథమిక వైద్యశాల పరిధిలో ఉన్న ఎదురుపాడు గ్రామంలో సంచార వైద్యసేవ 104 వైద్యశిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామంలో ఇళ్లవద్దఉన్న రోడ్లమీద ఎక్కడ మురికి నీరు నిలువ ఉండకుండా చూడలన్నారు. సీజన్‌లో వచ్చే డయేరియా, డెంగీ, మలేరియా, అతిసారా వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఐదు సంవత్సరాల పిల్లలు డయేరియా బారిన పడకుండా ఒఆర్ఎస్, జింకు మాత్రలు వాడాలన్నారు. నీటిని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. ఏవైన ఆరోగ్య సమస్యలు ఉంటే సమీప ఆరోగ్యకేంద్రం సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ మద్దిలేటి, ఎంపిహెచ్ఈఓ రాఘవేంద్ర, సుపర్వైజర్ సుంకమ్మ, ఇంజనీ రింగ్ అసిస్టెంట్ వెంకటశివుడు, ఎంఎల్‌హెచ్‌పి దేవిక, ఏఎన్ఎం రేణుక, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్‌రాం వర్ధంతి వేడుకలు

**మంత్రాలయం, జూలై 6, ప్రభాత వార్త:**



నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో బాబూ జగ్జీవన్‌రాం 38వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కెవిపిఎస్ మండల నాయకులు జి.రాజు అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షులు అంజి నేతృత్వంలో బాబూ జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సా ్వతంత్ర్య సమరయెధుడు, రాజకీయవేత్త అయిన జగ్జీవన్‌రాం వివిధ రాజకీయ పదవులను అనుబ ్వించినట్లు తెలిపారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. కార్మిక ఉద్యమాలలో ప్రముఖపాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. ఓటుతో అన్ని కులాలను ఏకం చేయవచ్చని నిరూపి ంచారన్నారు. ఈ కార్యక్రమంలో చెట్నహళ్ళి దానియేలు. ఇసా ్రకు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభారతీ విద్యామందిర్ పూర్వవిద్యార్థి కృషికి అభినందన



**ఆళ్లగడ్డ, జూలై 6, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీభారతీ విద్యామందిరం పాఠశాలకు ఆలమూరు కెనరా బ్యాంకు సౌజన్యంతో కార్పొరేట్ సోషల్ రెసా ్పన్సిబిలిటి (సిఎస్ఆర్) పథకం కింద రూ.3 లక్షల విలువ చేసే ఆటో వాహనాన్ని శనివారం ఆ బ్యాంకు మేనేజర్ సందిప్ విద్యామందిరం గౌరవాధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త టిఎంసి వేణుగోపాల్‌కు అందజేశారు. ఈసందర్భంగా బ్యాంకు మేనేజర్ సందిప్ మాట్లాడుతూ పాఠశాల పూర్వవిద్యార్థి ప్రస్తుత కెనరా బ్యాంకు డిప్యూటి జనరల్ మేనేజర్ రాఘవేంద్రరావు పాఠశాలకు ఆటో మంజూరు చేయించేందుకు కృషిచేసినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల గౌరవాధ్యక్షులు టిఎంసి వేణుగోపాల్ కార్యదర్శి మధు, మేనేజర్ సందీప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల గౌరవాధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ సంస్కృతి, సదాచారం, సంస్కారంతో కూడిన విద్యాబోధన శ్రీభారతీ విద్యామందిరం పాఠశాలలో లభిస్తుందన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం ఈవాహనాన్ని ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కర్నూలు శ్రీసరస్వతీ విద్యాపీఠం విజయకుమార్, విశ్రాంత రెవిన్యూ ఉద్యోగి కానాల మాధవరావు, హెచ్ఎం సావిత్రమ్మ, కెనారా బ్యాంకు అధికారి దేవా, ప్రబంధకారిణి ఆచార్య బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆదుకోవాలి..!



**ఆదోని, జూలై 6, ప్రభాతవార్త :** జూన్ నెలలో భారీ వర్షాల కారణంగా తమ దుకాణంలో నీరు చేరి సరుకు పాడైపోయిందని ప్రభుత్వం పరిహారం మంజూరు చేసి తమను ఆదుకోవాలని జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాడ్ ఇస్మాయిల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత నెలలో భారీ వర్షం కారణంగా తమ దుకాణం సద్దాం డ్రస్సెస్‌లో పైనుంచి నీరు పడి దుకాణంలో ఉన్న స్కూల్ బ్యాగ్స్ కాలేజ బ్యాగ్స్, దుస్తులపై నీరు పడి పూర్తిగా పాడైపోయి అమ్మడానికి పనికిరాకుండ పోయాయన్నారు. దీంతో దాదాపు రూ.5లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ విషయమై తహశీల్దార్, ఆర్ఐ, విఆర్ఓ ఎంక్వైరీ చేసి సర్టిఫికేట్ ఇచ్చారన్నారు. కావున జిల్లా కలెక్టర్ నష్ట పరిహారం మంజూరు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మధ్యాహ్నబోజన, స్కావెంజరుల సమస్యలు పరిష్కరించాలి



**ఆత్మకూరు జూలై06, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న బోజన, స్కావెంజర్స్‌కు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు రజాక్, రామ్‌నాయక్‌లు అన్నారు. శనివారం పట్టణంలో మండల విద్యాశాఖ అధికారి సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న బోజన, స్కావెంజర్స్‌లపై రాజకీయ వేదింపులు ఆపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నాయన్నారు. ఈ పథకంలో పనిచేసే కార్మికులకు మాత్రం ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవారితో వెట్టిచాకిరి చేయించుకుంటూ అతి తకు ్కవ వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు రూ.20పెంచాలన్నారు. గుర్తింపు కార్డులు, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నబోజన, స్కావెంజర్స్ కార్మికులు మల్లీశ్వరి, లక్ష్మిదేవి, ప్రభావతి, బిచ్చమ్మ, నాగమ్మ, సమదానమ్మ, మరియమ్మ, సిఐటియు నాయకులు గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## జునోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చాగలమర్రి, జూలై 6, ప్రభాతవార్త:** జంతువులు, పశు, పక్ష్యాదులతో నిత్యం దగ్గరగా ఉండే రైతులు, వధశాలల కార్మికులు, పశువైద్యుల తోపాటు పెంపుడు జంతువులతో సమీపంగా ఉండేవారు జునోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వరప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో జునోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులే జునోసిస్ వ్యాధులన్నారు. మూగ జీవాల పెంపకంలో అవగాహనతోపాటు అప్రమత్తత ఎంతో అవసరమన్నారు. ఇళ్లల్లో పెంచుకునే కుక్కల వాళ్ల రేబీస్ వ్యాధి సంక్రమిస్తుందని ఇది చాలా ప్రాణాంతకమన్నారు. పచ్చిగడ్డి తినే జంతువుల నుంచి ఆంత్రాస్ వంటి ప్రాణాంతక వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. రైతులు, ప్రజలు వీటి పై అవగాహన పెంచుకుని తగిన నివారణ చర్యలు తీసుకుని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడీఏ, మండలంలోని ముత్యాలపాడు ఎస్పీజీ ఉన్నత పాఠశాలలో మండల పశువైద్యాధికారి సాయిబాబా జునోసిస్ వ్యాధుల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు విజయలక్ష్మి, నళిని, కోటయ్య తదితరులు ఉన్నారు.

## బాబు జగ్జీవన్‌రావ్‌కు ఘననివాళి



**బేతంచెర్ల, జూలై 6, ప్రభాతవార్త:** భారత తొలి ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రావ్‌కు శనివారం పట్టణంలోని జగ్జీవన్‌రావ్ విగ్రహం వద్ద పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మేకల నాగరాజు, రూబెన్‌లు మాట్లాడుతూ జగ్జీవన్‌రావ్ చిన్న వయస్సులోనే రాజకీయ రంగ ప్రవేశం చేసి ఎన్నో ఉన్నత పదవులను అలంకరించారన్నారు. అలాగే బడుగు, బలహీన వర్గాల కోసం రాజ్యాంగంలో ఉన్నటువంటి విధి విధానాలను అమలు చేసేందుకు కృషి చేశారన్నారు. కులరహిత సమాజం కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. 50 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఓటమిలేని నాయకుడిగా రికార్డు సృష్టించారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటి రాజకీయ నాయకులు, యువత బడుగు, బలహీన వర్గాల కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బయ్య, నాగరాజు, చిన్న మద్దయ్య తదితరులు ఉన్నారు.

## జనజాతరను జయప్రదం చేయండి



**పాములపాడు, జూలై 6, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ ఏర్పడి 30 సంవత ్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రకాశం జిల్లా ఇదుముడి గ్రామంలో జరిగే మాదిగ జనజాతర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ స్వాములు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మద్దూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దన్న, రాజు, ప్రవీణ్ అధ్వర్యంలో ఎమ్మారీ ్పఎస్ జెండా అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో పాటు రాజకీయ పరంగా తమ హక్కులను సాధించుకుందామన్నారు. జనజాతర కార్యక్రమానికి నంద్యాల జిల్లా నుండి వేలాదిగా తరలివెళ్లి విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం స్వాత ంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ్ల అర్పించారు. ఈకార్యక్రమంలో తిరుపాలు, అయ్యన్న, బాలస్వామి, బాలరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక సంస్థల అత్మీయ సమ్మేళనం



**కర్నూలు విద్య, జూలై 6, ప్రభాతవార్త:** జూలై 8న పాతబస్తీలో గల జిమ్మిచెట్టు దగ్గర గల శ్రీలలితా పీఠంలో ధార్మిక సంస్థల అత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీలలితాపీఠ వ్యవస్థాపకులు మేడా సుబ్రమణ్యస్వామి తెలిపారు. ఈసందర్భంగా లలితాపీఠంలో జరిగిన ఆహ్వానపత్రాల అవిష్కరణ కార్య క్రమానికి విశ్వహిందూ పరిషత్‌రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డిసాయిరెడ్డి, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ టి ప్రతాపరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయి మాట్లాడుతూ శ్రీలలితాపీఠం అధ్వర్యంలో గత మూడు సంవత ్సరాలుగా ఉమ్మడి కరూ ్నలు జిల్లాలో గల స్వామీజీలను ధార్మిక సంస్థ ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసి హిందూ సమాజ సంఘటనకు కృషిచేస్తున్నారని ఈ సంవత ్సరం కూడ దాదాపు 100కు పైగా ధార్మిక సామాజిక, అధ్యాత్మిక సేవా సంస్థ ప్రతినిధులందరిని కలుపుతూ జూలై 8న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరుకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడాని ్న విశ్వహిందూ పరిషత్ స్వాగతీస్తుందని కొనియాడారు. ఈధార్మిక సంస్థల ఆత్మీయ సమ్మేళనానికి ప్రముఖ స్వామీజీలు, హిందూ ధార్మిక సంస ్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈధార్మిక సంస్థల ఆత్మీయ సమ్మేళనంలో పలుతీర్మాణాలను తీర్మాణం చేసి ప్రకటించబోతున్నట్లు లలితాపీఠం వ్యవస్థాపకులు శ్రీమేడా సుబ్రమణ్యస్వామి తెలిపారు. ఈఅవిష్కరణ కార్యక్రమంలో ధార్మిక సంస్థల ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## హమాలీ సంఘం కూలీ రేట్లు పెంపు




**ఆదోని రూరల్, జూలై 6, ప్రభా తవార్త :** ఏఐటియుసి అనుబంధ సంఘం అయిన ఆదోని ఫర్టిలైజర్ హమాలీ సంఘం కూలీ రేట్లను ఆదోని అగ్రి ఇన్‌పుట్స్ యాజమా న్యం అశోకానందరెడ్డి, సందీప్‌రెడ్డి, ఆదిత్య, ఉదయ్, లక్ష్మీ, గణేష్, వీరేంద్ర, నందీశ్వర, సోమశేఖర్, సవెన్ హీల్స్ శ్రీధర్‌ల సమక్షంలో చర్చించి పెంచుకోవడం జరిగిందని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కె అజయ్‌బాబు, పట్టణ కార్యదర్శి వెంకన్నలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకు ఒకసారి పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుకూలంగా కార్మికులు సమిష్టిగా సామరస్యంగా యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కల్లుబావి రాజు, ఏఐటియుసి పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు ఓబి నాగరాజు, హమాలీ సంఘం నాయకులు రామాంజనేయులు, భీమన్న, దేవా, నరసింహులు, మూకన్న, చిన్న, నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలి

**ఆదోని, జూలై 6, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తక్షణమే పంపిణీ చేయాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ అన్నారు. డిఎస్ఎఫ్ ఆద్వర్యంలో శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డు మీద ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థులు కళాశాలలో చదవడానికి పాఠ్యపుస్తకాలు లేకపోవడం చాలా భాదాకరమైన విషయమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని పాఠ్యపుస్తకాలు తక్షణమే పంపిణీ చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు మంజు, కిరణ్, నవీన్, నితిన్, హరికృష్ణ, విక్రమ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధినుండి ప్రాణాలను కాపాడుకోండి

:-మండల పశువైద్యాధికారి డా.అశోక్



**మంత్రాలయం, జూలై 6, ప్రభాతవార్త:** వీధికుక్కలు, పెంపుడు కుక్కలకు సోకే రేబిస్ వ్యాధినుండి ప్రజలు తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని మండల పశువైద్యాధికారి డా.అశోక్ అన్నారు. శనివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాల యంలో ప్రపంచ జూనోసిస్ దినోత ్సవం సందర్భంగా మంత్రాలయంలోని కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా జంతువులతో వచ్చే వ్యాధులలో రేబిస్, ఆంత్రాక్ ్స, బ్రుసుల్లోసిస్, క్షయ, ఛర్మవ్యాదులు తదితర వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను తమ కుక్కలకు వేయించాలన్నారు. సుమారు 20 కుక్కలకు ఉచిత ంగా టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘాలకు ఆర్థిక చేయూతనివ్వాలి

**హొళగుంద, జూలై 6, ప్రభాతవార్త :** సహకార సంఘాలకు ఆర్థిక చేయూతనివ్వాలని సింగిల్‌విండో సిఈఓ నీలకంఠ అన్నారు. శనివారం ఆల్‌ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆల్ ఇండియా కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆద్వర్యంలో అంతర్జాతీయ సహకార దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న హెచ్‌ఆర్ పాలసీ పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ఆదాయపు పన్ను చట్టం 80-పి,194 యన్‌లను రద్దు చేయాలన్నారు. రోజువారి వేతనాలపై పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. సహకార సంఘం ఉద్యోగులకు పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. సహకార సంఘాల బలోపేతం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బసవతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నా లేకున్నా సేవ కార్యక్రమాలు

# నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న బీసీ కుటుంబం

**- మంత్రి బీసీ పుట్టిన రోజును పురస్కరంచుకుని రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ - టీడీపీ ప్రచార కార్యదర్శి సంఘం హైదర్**



**బనగానపల్లెరూరల్, జూలై 6, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్న పేదలకు, అవసరమున్న వారికి ఆర్థిక సహాయంతోపాటు సేవ కార్యక్రమాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తు ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాసుఖాల్లో తోడుగా బీసీ కుటుంబం ఉంటుందని టీడీపీ ప్రచార కార్యదర్శి సంఘం హోటల్ హైదర్ పేర్కొన్నారు. రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని హైదర్ పట్టణంలోని ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హైదర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరికి ఎలాంటి కష్టమొచ్చినా వారు బీసీ కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరించి వారి కష్టాల్లో తోడుగా నిలుస్తున్నరన్నారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గంలో అనేక చోట్ల ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లను నెలకొల్పి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారన్నారు. అలాగే బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తమ సొంత నిధులతో నియోజకవర్గంలోని 160 మంది అంధులకు ప్రతినెల రూ.500ల చొప్పున రూ.80వేలను ప్రతినెల 1వ తేదిన పెన్షన్ అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. అదే విధంగా నిరుపేద యువతులకు పెళ్లికానుకలను కూడా అందజేసి బీసీ రాజారెడ్డి తమ ఉదారతను చాటుకుంటున్నరన్నారు. బీసీ రాజారెడ్డి తన సొంత నిధులతో గోర్లగుట్ట శివారుల్లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను నెలకొల్పి వాహనచోదకుల దాహార్తిని తీరుస్తున్నారని ఆయన అన్నారు. అలాగే బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను నెలకొల్పడమే కాకుండా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మెట్ల మార్గం పై భాగంలో భక్తుల సౌకర్యార్థం రేకులతో షెడ్‌ను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. తాము అధికారంలో ఉన్నా లేకపోయినా సేవా కార్యక్రమాలకు బీసీ కుటుంబం ఎల్లప్పుడు ముందుటుందని ఆయన కొనియాడారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకుని భవిష యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని హైదర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె అర్బన్ సీఐ గంటా సుబ్బారావు, టీడీపీ నాయకులు పత్తి మహబూబ్ బాషా, మెకానిక్ బాబు, సోలార్ రఫి, రెహాన్, తన్వీర్, సాధక్, రఫి, అబీద్ ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ స్నాతకోత్సవం

**కర్నూలు హాస్పిటల్, జూలై 6, ప్రభాతవార్త:** స్థానిక జి పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ స్నాతకోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కాగ్నిజెంట్ హెచ్ ఆర్ మేనేజర్ శ్రీజితేందర్‌సింగ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన తన స్నాతకోత్సవ ఉపన్యాసంలో డిగ్రీ పట్టా తీసుకొని బయటి ప్రపంచంలోకిఅడుగుపెడుతున్న విద్యార్థులకు ఆర్థిక క్రమశిక్షణ అవశ్యకతను తెలియజేస్తు సాంతికేక రంగం ఎటుపయనిస్తోందో అటువైపు మీ అలోచనలు మల్లాలని వచ్చిన అవకాశాలను అన్నింటిని అందిపుచ్చుకోవాలని తెలిపారు. నైపుణ్యం కలిగిన అభ్యర్థుల కోసం కంపెనీలు అన్ని నిరంతరం వెతుకులాడుతున్నాయని గుర్తుచేశారు. మన మేధస్సును, మేధావులను కంపెనీలు కోట్ల రూపాయలు వెచ్చించి కోనుగోలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు జి పుల్లయ్య మాట్లాడుతూ కళాశాలలో చేరినప్పుడు తల్లిదంద్రుల చాటుబిడ్డలుగా వచ్చిన నేడు తల్లి దంద్రుల ముందు గర్వంగా డిగ్రీ తీసుకోవడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు తన అశీస్సులు తెలిపారు. ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే మనస్థత్వం మిమ్ములను ముందుకు నడిపిస్తుందన్నారు. కళాశాల చైర్మన్ జివిఎం మోహన్‌కుమార్ డిగ్రీ తీసుకుంటున్న విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని, సామాజిక బాధ్యతను గుర్తించుకోవాలని చెప్పారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరావు తన ఉపన్యాసంలో ఈసంవత్సరం చివరి సంవత్సరం చదివిన విద్యార్థుల్లో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి పట్టాలు తీసుకున్నారన్నారు. అనంతరం బ్రాంచిల వారిగా టాపర్‌లుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బంగారు పథకాలను అందజేశారు. ఈకార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులు డా.ఎన్ విశాలి, జి గోపినాథ్, జి వంశీధర్, డా.ఎం గిరిధర్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎం శ్రీలక్ష్మి, కార్యక్రమ కన్వీనర్ ప్రొఫెసర్ జి శేషికుమార్, కళాశాల డీన్‌లు, మరియు వివిధశాఖాధిపతులు పాల్గొన్నారు.




## ప్రతి పాఠశాలలోనూ మెరుగైన విద్య అందించేలా కృషి

**- ఇన్‌చార్జి ఉప విద్యాశాఖాధికారి వెంకటరమణారెడ్డి**



**ఆదోనిలీగల్, జూలై06, ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేలా తమవంతు కృషి చేస్తామని ఆదోని డివిజన్ ఇన్‌చార్జి ఉప విద్యాశాఖాధికారి జి.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులకు ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని సదుపాయాలు తప్పనిసరి అందిస్తామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు నిబంధనల మేరకు సకాలంలోవారివారి పాఠశాలల్లో ఉండాలన్నారు. 10వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉత్తమ ఫలితాల సాధనకై సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విధుల పట్ల అజాగ్రత్త వహిస్తే శాఖాపరమైన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అజాగ్రత్తగా నిర్వహిస్తున్న ఆరోపణలు తమదృష్టికి వచ్చాయన్నారు. సక్రమంగా పాఠశాలల హెచ్‌ఎంలు చర్యలు తీసుకొని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం..!

**:- కార్యకర్తలపై ఎవరైన బరితెగించి భౌతిక దాడులకు దిగితే సహించే ప్రసక్తే లేదు**

**:- వైసిపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమ్మ,ఎమ్మెల్యే బి విరుపాక్షి**



**ఆలూరు,జూలై 6,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని వైకాపా నాయకులు,కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని వైసిపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమ్మ,ఆలూరు ఎమ్మెల్యే బి విరుపాక్షిలు అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండలం దౌల్తాపురం గ్రామంలో వైసిపి నాయకుడు మేకల శేఖర్ గత నెల 14న తెదేపా నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడడంతో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమ్మ, ఎమ్మెల్యే విరుపాక్షిలు పరామర్శించి వారి చేతుల మీదుగా రూ.50వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పార్టీ తరుపున ఎల్లవేళల మీకు అండగా ఉంటామని అధైర్య పడొద్దని మనకు జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారన్నారు. త్వరలో జగన్‌మోహన్‌రెడ్డి వచ్చి పరామర్శిస్తారన్నారు. నియోజకవర్గంలో ఉండే ప్రతిఒక్క వైసిపి నాయకుడిని మేము కాపాడుకుంటామని ఎవరైన బరితెగించి భౌతిక దాడులకు దిగితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల కన్వీనర్ జూటూరు మారయ్య,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## గుర్తింపు లేని వాటిని రైతులకు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తాం

**:- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఈ చంద్రశేఖర్‌రెడ్డి**



**ఆలూరు,జూలై 6,ప్రభాతవార్త :** గుర్తింపు లేని విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు రైతులకు అమ్మితే అలాంటి వారి దుకాణాల లైసెన్స్ రద్దు చేస్తామని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఈ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు ఎరువులు,ఫర్టిలైజర్స్ దుకాణాలను ఏడిఏ సునీతతో కలిసి తనిఖీ చేశారు. రాధాస్వామి ఫర్టిలైజర్స్‌లో రూ.2.48లక్షలకు సంబంధించిన నీటిలో కరిగే ఎరువుల అమ్మకాల రికార్డులు చూపనందున అమ్మకాలు నిలుపుదల చేసినట్లు ఏడిఏ సునీత తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు అమ్మాలన్నారు. ఈ తనిఖీల్లో పల్నాడు జిల్లా ఏడిఏ హనుమంతరావు,ఏఓ వెంకటేశ్వరగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ ఉపాధ్యాయుడిపై దాడితో ఎస్టీ కమిషన్ సీరియస్

**-కేసు నమోదు చేయాలని ఎసీ్పకి అదేశించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబరు**



**నంద్యాల విద్య, జూలై 6, ప్రభాతవార్త:** జిల్లాలో ఎస్టీ ఉపాధ్యాయున్ని ఓసికి చెందిన ఓ వ్యక్తి పాఠశాల ప్రాంగణంలోనే దుర్భాషలాడిన, బూతు మాటలు మాట్లాడి ఉపాధ్యాయున్ని దూషించిన సోషల్ మీడియాలో, ప్రింట్ మీడియాలో వైరల్‌గా మారిందని దీనికి దుర్భాషలాడిన వ్యక్తిపై విచారించి కేసు నమోదు చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడి వడిత్యా శంకర్ నాయక్ అదేశాలు జారీచేశారు. పాఠశాలలో రేషన్ బియ్యం ఎలా పెడతారంటూ ఆయన ప్రశ్నించారు. 25 మంది విద్యార్థులున్న పాఠశాలలో ఒకే గది ఉన్న సమయంలో బియ్యం బస్తాలు ఆ ఒక గది లో వేస్తే పిల్లలు ఎలా చదువుకుంటారంటూ ఆయన ప్రశ్నించారు. జిల్లాలోని కొలిమిగుండ్ల మండలం కోర్నపల్లెలో జరిగిన సంఘటనపై ఎస్టీ కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీని అదేశించింది.

## ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్‌కు డిమాండ్

**-సీట్ల వ్యాపారానికి తలుపులు తెరిచిన ఏఐసిటిఈ**



**నంద్యాల విద్య, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోజు రోజు ఇంజనీరింగ్ విద్యలో కంప్యూటర్ సైన్స్‌కు డిమాండ్ పెరుగుతుంది. ప్రస్తుతం ఐటి సెక్టార్‌లో సంక్షోభం ఉన్నప్పటికి మెజార్టీ విద్యార్థులు కంప్యూటర్ సైన్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడం విశేషం. కొన్నిప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు విద్యను వ్యాపారంగా మార్చాయని విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ అసోసియేషన్ అధ్యక్షుడు నరహరి అవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క మేనేజ్‌మెంట్ సీటు కింద రూ.6 లక్షల నుండి రూ.7 లక్షలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ నిర్వహించిన ఈఏపీసెట్‌లో వచ్చిన ర్యాంకుల అధారంగా కౌన్సిలింగ్ షెడ్యూల్ ప్రారంభమయింది. కంప్యూటర్ సైన్స్‌కు సీటు కావాలంటే మొదట రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షలు మేనేజ్‌మెంట్ కోటా కింద కట్టాలని ఆ తరువాత ఏటా రూ.2 లక్షలతో పాటు సుమారు కోర్సు పూర్తి అయ్యేసరికి రూ.16 లక్షలు ఖర్చు అవుతుందని దీనిపై ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రభుత్వం నిర్ధేశించిన ఫీజులు మాత్రమే తీసుకొని సీట్లు కేటాయించాలన్న నిబంధనలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు అందుకు తగిన అదేశాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఎంజి ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధుల సామాజిక తనిఖీ




**కర్నూలు రూరల్,జూలై 6,ప్రభాతవార్త :**
కర్నూలు మండల పరిధిలో 2023-24ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించిన ఎంజి ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు,సామాజిక భద్రత పెన్షన్లు ఖర్చులకు సంబంధించి సామాజిక తనిఖీని నిర్వహించినట్లు డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అందుకు సంబంధించిన గ్రామ అధికారులతో శనివారం సామాజిక తనిఖీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ఎంపిపి వాసు వెంకటేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ కర్నూలు మండల పరిధిలో 2023-24ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వేతనాల రూపంలో మొత్తం రూ.6కోట్ల మెటీరియల్ కోసం రూ.5కోట్లు చొప్పున ఖర్చు చేశామన్నారు. వీటికి సంబంధించిన సామాజిక తనిఖీలు చేపట్టామని ఇందులో రూ.17వేలు రికవరీ చేయగా మరో రూ.44వేలు జరిమానా విధించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడిలు లక్ష్మన్న,మాధవిలత,సోషల్ ఆడిట్ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ సునీల్ కుమార్,ఎస్ఆర్‌పి విజయభాస్కర్,ఎంపిడిఓ నరసింహనాయుడు,ఏఈ రవిమోహన్‌రెడ్డి,ఏపిఓ మధుబాబు,ఈసి మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల తనిఖీ



**చాగలమర్రి, జూలై 6, ప్రభాతవార్త:** మండలంలోని నాగళ్లపాడు, మద్దూరు గ్రామాల్లో మండల ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో న్యాంతుల్లా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేసి ఆయా పాఠశాలల్లో విద్యాబోధన పనితీరును పరిశీలించారు. ప్రభుత్వ నిర్ణీత మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు నరసింహారెడ్డి, లలిత కుమారి, ఉపాధ్యాయులు దావూద్ తదితరులు ఉన్నారు.

## గోనెగండ్లలో విత్తన,పురుగు,ఎరువుల దుకాణాలపై తనిఖీ చేసిన- విజిలెన్స్ అధికారులు



**గోనెగండ్ల జూలై 6 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని విత్తన,పురుగు,ఎరువుల దుకాణాలపై విజిలెన్స అధికారులు తనిఖీ చేశారు.తనిఖీలో మల్లికార్జున ట్రేడర్స్ రూ. 1,33,650, లక్ష్మీనరసింహ ట్రేడర్స్ రూ.16,96,320, జైకిసాన్ ట్రేడర్స్ లో రూ.3,96,950, మొత్తం 46.10కేజిల వివిధ రకాల విత్తనాల అమ్మకాలును నిలుపుదల చేశారు.మొత్తం రూ.22,28,870 విలువ చేసే స్టాక్‌ను నిలుపుదల చేశారు.ఈ సందర్భంగా ఏడీఏ శ్రీనివాసులు (గన్నవరం, కృష్ణాజిల్లా) మాట్లాడుతూ విత్తన డీలర్లు తప్పకుండా స్టాక్‌బోర్డు మరియు ధరల పట్టిక షాపు ముందు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మకుడదని తెలిపారు.ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,గోనెగండ్ల ఏవో శ్రీమతి హేమలత,కర్నూలు ఏవో దస్తగిరి పాల్గొన్నారు.

## కోడుమూరులో సీడ్స్ డీలర్ల దుఖాణాలపై విజిలెన్సు దాడులు

**- రూ.19.64 లక్షల విత్తనాల అమ్మకాల నిలుపుదల**



**కోడుమూరు,జులై 6, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో ఉన్న సీడ్స్ డీలర్ల దుఖాణాలపై శనివారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 19 లక్షల 64 వేల రూపాయల విలువ చేసే విత్తనాలకు సరైన రికార్డులు లేక పోవడంతో వాటికి అమ్మకాలను నిలుపుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ విత్తనాలపై నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా గుంటూరు నుంచి ఎడిఏటీ శ్రీనివాసరావు,కర్నూలు విజిలెన్స్ సిఐటీ రామక్రిష్ణలు కమీషనర్ ఆదేశాల మేరకు కర్నూలు నుంచి ఇద్దరు ఎడిఏలు రెండు టీమ్‌లుగా విడిపోయి దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా కోడుమూరు పట్టణంలో పలు చోట్ల విత్తనాల డీలర్ల దుఖాణాలపై దాడులు చేశారు. స్థానిక కిరణ్ హైబ్రీడ్ సీడ్స్ దుఖాణంలో రికార్డులను పరిశీలించారు. ఈ దుఖాణంలో 15 లక్షల 57 వేల రూపాయల విలువ చేసే సీడ్స్‌కు సంబంధించిన రికార్డులు చూపలేదు. దీంతో వాటికి అమ్మకాలను నిలుపుదల చేశారు. వాటికి 30 రోజుల్లో సరైన రికార్డులు చూపిస్తే వాటికి తిరిగి అనుమతి ఇస్తామని కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ తెలిపారు. అదే విధంగా రాఘువేంద్ర సీడ్స్ దుఖాణంలో కూడా 4 లక్షల ఏడు వేల రూపాయల విత్తనాల ప్యాకెట్లుకు సరైన రికార్డులు లేవు. దీంతో వాటికి కూడా అమ్మకాలను నిలుపదల చేశామన్నారు. అనంతరం స్వప్న కెమికల్స్ దుఖాణంలో కూడా విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమయ్యే ఎరువులు,విత్తనాలను,కెమికల్స్ మందులను నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, రైతులకు తీసుకున్న వాటికి తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు.

## ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహాయ,సహకారాలు అందించండి

**:- తెదేపా ఆలూరు ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు,జూలై 6,ప్రభాతవార్త :** వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహాయ,సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ కోరారు. శనివారం కర్నూలులోని కలెక్టర్ కార్యాలయంలో కర్నూలుకు బదిలీపై కొత్తగా వచ్చి భాద్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.